Regd. No H/NL 18 | ఏడ్రతి 40 పైసలు | శుక్రవారం 29-11-74

'ఆల్‌విటాల్'
నరముల పటుత్వము, రక్తపుష్టి
దీర్ఘశక్తి కలిగించి నూతనతేజస్సు
నొసంగును.
220 మి. లీ. రూ 6-50 లు
450 మి. లీ. రూ 12-00 లు
అన్ని మందులషాపులలోను దొరకును
కోరినవారికి శేంపిలు ఉచితం.
వి. యస్. ఫార్మా
రాయాజీవీధి, నెల్లూరు.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 46 | సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి | సంచిక 48

నెల్లూరు శ్రీ లీలామహల్ లో
28-11-74 గురువారం నుండి
HEERA PANNA
హీరా పన్నా (హిందీ)
దేవానంద్, జెన్నత్ జీనత్ అమన్
నటించిన కలర్ చిత్రం.

## ఇంత గ్రుడ్డితనమా?
## సర్కార్లలో వరికోతలైతే
## నెల్లూరుజిల్లాలో బియ్యం
## సరఫరా కోతపెడితే ఎట్లా?

# బియ్యం సరఫరా తగ్గిస్తే సామాన్యజనం ఆకలితో అలమటించవలసిందే!

ప్రభుత్వవిధానాలు పోనుపోను మరీ గుడ్డిగా, అ బం ద ర గా తయారవు తున్నాయి. ప్రజాప్రతినిధుల పరిపాలనని పేరేకాని, అధికార్ల, ఉద్యోగుల రాజ్యమే జరుగుతున్నది. అభ్యుదయ దృక్పథం, సోషలిస్టు విధానాలని పేరేకాని; ఆ కరడు కట్టిన పాత పరిపాలనావద్ధతే కొనసాగు తున్నది. బ్రిటిష్ వాళ్ళ హయాంలో ప్రాంతాలు, పరిస్థితులనుబట్టి పరిపాలనా ఏర్పాట్లు, పద్ధతులు మారుతుండినవి. స్వరాజ్యంలో ఆ విచక్షణే లేకుండా పోయింది.

సర్కారు జిల్లాలు, నెల్లూరుజిల్లా కోస్తా ప్రాంతం క్రిందకే వస్తాయి. కాని పైర సాగు వగైరాలలో ఎంతో వ్యత్యాసంవుంది. సర్కారు జిల్లాలలో ఏ జూలైలోనో వరిసాగై పోతుంది; నెల్లూరుజిల్లాలో ఆగస్టు, సెప్టంబర్లకుకాని నాట్లుకావు. సర్కారు జిల్లాల్లో నవంబరుకే కోతలు జరుగుతాయి; నెల్లూరుజిల్లాలో సంక్రాంతి తర్వాతకాని ప్రారంభంకావు. ఈ తేడాను గమనించే బ్రిటిష్ ప్రభుత్వం నెల్లూరుజిల్లాలో శిస్తు వసూళ్లు ఫిబ్రవరితో ప్రారంభించి మేనెలతో పూర్తిచేస్తుండినది. అంటే రైతుచేతికి ధాన్యం వచ్చిన తర్వాత శిస్తువసూళ్ళు ప్రారంభ మయ్యేవన్నమాట. అదికూడ ఒక్కనెలలో ఒక్కసారి చెల్లించమని గొంతుమీద కూర్చునేవాళ్లుకాదు; నాలుగు వాయిదాలలో చెల్లించే సౌకర్యం ఏర్పాటుచేశారు. రైతుకు ఎంత వెసులుబాటో, ఎంత సులభమో సుఖమో చూడండి! ఇప్పుడు ఒకవద్ద తంటూ లేకుండా పోయింది. సంవత్సరం పొడవునా శిస్తువసూళ్ళే, బకాయిల దండకాలే!

నెల్లూరుజిల్లాకు సంవత్సరం చివరి మూడు నాలుగు మాసాలు అతిగడ్డురోజులు. ఒకవిధంగా జనవరి మూడోవారంవరకు కూడా గడ్డుగానే వుంటుంది. ఇప్పుడు ఎడ గారువంట కొంతకు కొంత వస్తుందికాబట్టి, అక్టోబరు ఆఖరువరకు ఆహారకష్టముకంగా భరవాలేదనవచ్చు. కాని నీటికొరతవల్ల మొలగొలుకు సాగు అలస్యమవుతున్నది; అక్టోబరులోకూడావేస్తున్నారు. అకారణంగా కోతలుకూడా జనవరి ఆఖరుకుకాని రావ డంలేదు. అంటే ఇప్పుడు నవంబరు, డిసెంబరు, జనవరి కొరతనెలలన్నమాట. తిండిగింజలు పుష్కలంగా వుండవు; కూలీలకు పనులుండవు. ధనధాన్య సమృద్ధి అనుకునే జిల్లాలోసైతం, వ్యవసాయ కూలీలు ఇప్పుడే వస్తులతో గడుపుతున్నా రంటే అది వాస్తవమైన విషయం.

ఇటువంటి సమయంలో ప్రభుత్వం బియ్యం కోటాను తెగకోయుటకు సమకట్టిం దంటే ఏమనుకోవాలి? సర్కారుజిల్లాలలో కోతలు జరుగుతూ, ధాన్యం వస్తున్నది

—కొరవ 8 వ పేజీలో

నెల్లూరులో
శాస్త్రీయంగా
రిట్రెడ్ చేయు
ఏకైక సంస్థ!

▲

నెల్లూరు రిట్రెడింగ్ కంపెని
ఫ్యాక్టరీ : పాలిటెక్నిక్ ఎదురుగా
(ఫోన్ : కోవూరు 94)
షోరూం : పొగతోట, నెల్లూరు.
(ఫోన్ : 293)


రిట్రెడ్ చేయు టైర్ల సైజులు
మేము రిట్రెడ్ చేయు టైర్ల సైజులను
దిగువ ఇస్తున్నాము.

కార్లు
600 × 16 – జీపు
590 × 15 – అంబాసిడర్
520 × 14 – ఫియట్
520 × 13 – స్టాండర్డ్, హెరాల్డ్, మోరిస్
670 × 5 – ప్లిమత్ కార్లు
ట్రాక్టర్ ఫ్రంట్ టైర్లు
600 × 16
560 × 16
650 × 20
ట్రాక్టరు వెనుకటైర్లు
11.2 × 28 (10 × 28)
12.4 × 28 (11 × 28)
14.2 × 28 (12 × 28)
ట్రక్కులు
900 × 20
825 × 20
1000 × 20
వ్యానులు
700 × 15
700 × 16
750 × 16 (ట్రాక్టరు ట్రాలీ)
670 × 15
స్కూటర్లు
350 × 10 – లాంబ్రెట్టా
350 × 8 – వెస్పా

# గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14లో

## భాస్వరామ్లము ఎందుచేత హెచ్చు పాళ్లలో వుందో తెలుసా?


## మీరు పండించే వరి, వేరుశెనగ, పప్పు దినుసులు మరియు యితర పైరులు ఆరోగ్యవంతంగా పెరిగి అధిక దిగుబడినిచ్చేందుకు!




వేరుశెనగ, పప్పు దినుసులు, కూరగాయల పైరులు భాస్వరామ్లమును ఎక్కువ మోతాదులలో తీసుకుంటాయి. శ్రేష్ఠమైన గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును హెచ్చు పాళ్లలో కలిగివుంది. ఇందులోని భాస్వరామ్లము అంతా నీటిలో కరుగుతుంది. కనుక మీరు పండించే ఈ పైర్లు ఎక్కువగా కావలసిన భాస్వరామ్లమును సులభంగా గ్రహిస్తాయి. మరి, వరి తదితర పైర్లకు గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 దమ్ములోగాని ఆఖరి దుక్కిలోగాని వాడుటకు శ్రేష్ఠమైన ఎరువు.

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును ఎక్కువ పాళ్లలో కలిగి వుండటం చేత, భాస్వరామ్లము లోపించిన నేలలలో లేక నత్రజని ఎక్కువ పాళ్లలో వున్న ప్రాంతాల్లో, వరి పైరుకు దమ్ములో వాడేందుకు చాల అనువైనది.


గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14లో పొటాషియం కూడ ఉంది.






మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి : నీటిలోని నత్రజనిలో కొంత భాగం మురుగు నీటిలో కొట్టుకొని పోయి వృథా అవుతుంది. భాస్వరామ్లము, నీటిలో కరిగే స్వభావము తక్కువై, పైరుకు తగినంత లభించదు. కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి.

గ్రోమోర్ ఎరువులు వేసినపుడు ఫలితం చూడండి: గ్రోమోర్‌లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది. భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది. కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది. దీనివలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.






చేనుకు చేవ, రైతుకు రొక్కం—
గ్రోమోర్

వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి:


కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
126, సరోజినీదేవి రోడ్,
సికింద్రాబాద్-500 003

coromandel
gromor

WARS-CF. 428 TL

ఎరువులు ఎక్కువైనా, తక్కువైనా క్రొత్త వంగడాలే ఎక్కువ దిగుబడినిస్తాయి.

నెల్లూరు, రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు
సదవకాశము



# పవర్ కెపాసిటర్లు

లోటు తీరినది

రైసుమిల్లులకు, ఆయిల్ మిల్లులకు, ఫ్యాక్టరీలకు
పవర్ కెపాసిటర్లు

జి. ఇ. సి., కిల్‌బర్న్, క్రాంప్టన్, ఒల్టాస్, ఉషా,
1 K·V·A·R· నుండి 25 K·V·A·R· వరకు
మావద్ద రెడీస్టాకులు వున్నవి

సరసమైన ధరలు మద్రాసుకు పోనక్కరలేదు
అడ్వాన్సుపై ఆర్డర్లు తీసుకొనబడును. కావలసినవారు త్వరపడండి.

## సుందరరాజులు & కో.,

గాంధినగర్ — నెల్లూరు.
Phone: 447


నెల్లూరుజిల్లా మునసబ్ కోర్టులో
ఓ. ఎస్. నెం. 623/74

M/S సుదర్శన్ టిబ్ ఫండ్సు యూనిట్ ఆఫ్ సుదర్శన్ ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్ రిప్రెజెంటెడ్ బై బ్రాంచి మేనేజరు —వాది.

1. M/S పరమానందస్వామి సా మి ల్లు 2. కుందం ఆదిశేషారెడ్డి 3. కె.వి. రమణా రెడ్డి —ప్రతివాదులు.

వాది తమకు రావలసినదానికి రాబట్టు కొనుటకు మీమీద దావా వేసియున్నారు. మీనోటీసు నిమిత్తము కోర్టువారు పైకేసును 12–12–74 తేదికి వాయిదా వేసియున్నారు. కనుక మీరు పైతేదీన ఉ. 10 గంటలకు కోర్టుకు హాజరై ఆక్షేపణలున్న తెలుపు కొనవలసినది. లేనియెడల మీ పరోక్ష మందు తీర్మానించబడును.

—డి. జయప్రదరావు, అడ్వకేటు.

---

కందుకూరు డి. ము. కోర్టులో
ఓ. పి. నెం. 6/74

ఏలూరి సుశీలమ్మ —పిటీషనరు

షేక్ మస్తాన్‌బీ Styling herself as ఏలూరు సుబ్బమ్మ —రెస్పాండెంటు

— జనరల్ నోటీసు —

బందుమూలంగా యావన్మందికి తెలియ జేయడమేమనగా పై నెంబరున పిటీషనరు సక్సెషన్ సర్టిఫికేటు కోరి పిటీషన్ దాఖలు చేసియున్నందున నోటీసు నిమిత్తము 28-12-74 తేదికి వాయిదా వేయబడి యున్నదిగనుక ఇందువిషయమై ఎవరికైనా ఆక్షేపణలున్నయెడల ఆదినం పగలు 10 గంటలకు పైకోర్టులో హాజరయి తెలుపుకో వలెను. లేనియెడల పరోక్షమందు యక్స్ పార్టీగా తీర్మానించబడును.

—వి. సి. శేషగిరావు,
పిటీషనరు అడ్వకేటు.

---


టెలిగ్రామ్సు : మిల్సు

ఆఫీసు : 249
ఫోన్సు మిల్ : 1249
రెసిడెన్సు : 792

# రైతులకు శుభవార్త

★

వేరుశనగకాయ, విత్తనము
సరసమైన ధరలకు విక్రయించబడును.
రైతులు ఈ అవకాశమును వినియోగించుకొని
మాకు తోడ్పడ ప్రార్థన.

★

## శివశంకర ఆయిలు మిల్

పాదర్తి ముత్యాలు అండ్ కో.,

వేరుశనగనూనె, ఆయిల్ కేక్ ఉత్పత్తిదారులు
కొబ్బరినూనె, ఆముదం విక్రేతలు.

స్టోన్‌హౌస్‌పేట — నెల్లూరు-2.

# గొప్ప తగ్గింపు ధరలు

మంచి అవకాశం త్వరపడండి

అన్ని రకముల డి.సి.యం. వస్త్రములపై

## 10% తగ్గింపు

**2-11-74 నుండి 30-11-74 తేది
వరకు మాత్రమే**

టెరికాట్ సూటింగ్స్, షర్టింగ్స్, అందమైన చీరలు,
టవల్సు, కాటన్‌కోటింగ్స్, షర్టింగ్స్, డ్రెస్
మెటీరియల్స్ ఎన్నోరకములు గలవు

## డి. సి. యం. షో రూం

ట్రంకురోడ్డు — నెల్లూరు
Phone : 1204

JIYAJEE FABRICS

# ప్రత్యేక తగ్గింపు ధరలు

1-11-74 నుండి 30-11-74 వరకు
అన్నిరకముల వస్త్రములపై

## 10% తగ్గింపు

జియాజి సూటింగ్స్, షర్టింగ్సు, డ్రస్ మెటీరియల్స్
అధునాతనమైన చీరలు ఎన్నోరకములుగలవు.

## జియాజి సూటింగ్

మిల్సు అథ్రొరైజ్డ్ షో రూం (ఎయిర్‌కండిషన్డ్)

## టియారా (స్త్రీల ప్రత్యేక సెక్షన్)

ట్రంకురోడ్డు - నెల్లూరు.
Phone: 1204


Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P